

సౌత్ జోన్ పరిధిలో పోలీస్ యాక్ట్ 30

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఈ నెల 29 వరకూ సౌత్ జోన్ పరిధిలో పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉటుందని డిఎస్‌పి అంబికా ప్రసాద్ తెలిపారు. సౌత్ జోన్ పరిధిలోని రాజమహేంద్రవరం, టూ టౌన్ పోలీస్ స్టేషన్, ధవళేశ్వరం పోలీస్ స్టేషన్, కడియం పోలీస్ స్టేషన్ల పరిధిలో ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు వంటివి జరపడానికి వీల్లేదని చెప్పారు. అటువంటివి జరపడానికి తమ వద్ద ముందుగా అనుమతి పొందవలసి ఉంటుందని అన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించిన ఎడల వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయాన్ని అందరూ గమనించి, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న చర్యలకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలను కాపాడాలని పోలీస్ అధికారులను ఆదేశించినట్టు తెలిపారు.

మట్టి మాఫియా ఆగడాలు

పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం
లారీలను అడ్డుకున్న స్థానికులు

ప్రజాశక్తి- గోకవరం

గత రెండు, మూడు సంవత్సరాలుగా గోకవరం మండలం అచ్యుతాపురం, బాబాజీపేట కొండల్లో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు స్థానికులు మొరపెట్టుకున్న, సమాచారం ఇచ్చిన పట్టించుకున్న పాపాన పోవడంలేదు. కనీసం ఫోన్లో కూడా స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక ప్రజలు సతమతం అవుతున్నారు. మట్టి లారీలు కొండల నుండి రవాణా చేసే సమయంలో మెయిన్ రోడ్డు ఎక్కేటప్పుడు ఆ మట్టి తారు రోడ్డుపై పడి గోకవరం నుండి రాజమండ్రి వెళ్లే రహదారి అంతా బురదతో నిండిపోతోంది. దీంతో ఎదుటి నుంచి వచ్చే వారికి వాహనాలు కనబడక ప్రమాదాల గురవుతున్నారు.



కొండల నుంచి మట్టి తరలిస్తున్న ప్రదేశం



మట్టి లారీలను అడ్డుకున్న బావాజీపేట గ్రామస్తులు

బుధవారం వెదురుపాక, బాబాజీపేట గ్రామస్తులు మట్టి లారీలను అడ్డుకున్నారు. యథేచ్ఛగా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయి. స్థానికులు అందరూ ఏకమై మట్టి లారీలను అడ్డుకున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు స్థానికులు సమాచారం అందించినా ఎంతసేపటికీ వారు అక్కడకు రాకపోవడంపై స్థానికులు ఆవేదన చెందారు. మండలంలోని ఎక్కడ ఇటువంటి అక్రమాలకు జరగకుండా చూడవలసిన అధికారులు సమాచారం అందించినా పట్టించుకున్న పాపాన పోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తిమవుతున్నాయి. రోడ్డుపై లారీలు అతివేగంగా వెళ్లడం, లైసెన్సులు లేని వారితోను, అర్హత లేని వారితోనూ లారీలు నడిపించడం వీటికి తోడు శబ్ధాకి ఎప్పుడు ఏం జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు మాత్రం కన్నెత్తి చూడకపోవడం దారుణమని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే మండలంలో పలు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. పలువురు క్షతగ్రతులుగా మిగిలిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ అక్రమ మట్టి దందాలో అధికార బలంతో కరెన్సీ కట్టలతో రహదారిగా మార్చుకుని అధికారులకు కాసులు వర్షం కురిపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ధనార్జినే ప్రధాన ధ్యేయంగా ఈ మాఫియా కొనసాగుతోంది. అధికారులు ఇటీవల పట్టుబడిన లారీలు, జెసిబి యంత్రాలను నామమాత్రపు జరిమానాలతో సరిపెట్టి వదిలేస్తున్నట్టు స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా ఇటువంటి మట్టి మాఫియాపై ఉన్నతాధికారులు దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుని ప్రజలు కోరుతున్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న డిఆర్‌డిఎ పీడీ

మెగా జాబ్ మేళా నిర్వహణకు ఏర్పాట్లు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరంలో ఐదు జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా నిర్వహించి ఆరు వేల మందికి ఉద్యోగ కల్పన చేయనున్నట్లు డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ అధికారి ఎన్‌వివిఎస్.మూర్తి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని న్యాక్ కార్యాలయంలో తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల నోడల్ అధికారులతో జాబ్ మేళాపై ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ, సుమారు 100 కంపెనీల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం మేగా జాబ్ మేళా నిర్వహించడం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో వీఎల్ పురం వద్ద ఉన్న మార్గానీ ఎస్టేట్‌లో ఫిబ్రవరి 28న ఉదయం 10 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించడం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ప్రతి ఒక్కరికీ మెగా జాబ్ మేళా వివరాలు తెలియజేయడం కోసం మండలాల వారీగా కనీసం 100 మంది నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాట్సాప్, ఎస్ఎంఎస్‌లు, ఇంటింటి ప్రచారం ద్వారా ప్రతి ఒక్కరికి సమాచారం అందించే లక్ష్యంతో పని చెయ్యాలని తెలియ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సహాయ సిఇఒ జిఎస్.రామ్‌గోపాల్, జిల్లా ఉపాధి కల్పనాధికారి కె.హరిశ్చంద్రప్రసాద్, జిల్లా పరిశ్రమల అధికారి బి.వేంకటేశ్వర రావు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎం.కొండలరావు, డివిజనల్ పిఆర్ఒ ఎంఎల్ ఆచార్యులు, తూర్పు గోదావరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు.

అక్రమ లే ఆఫ్ ఉపసంహరించాలి

ప్రజాశక్తి-బిక్కవోలు

బ్లూ క్రాఫ్ట్ గ్లూకోజ్ ఫ్యాక్టరీ అక్రమ లే ఆఫ్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బ్లూ క్రాఫ్ట్ ఉద్యోగులు తమకు న్యాయం చేయాలంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలో రామకృష్ణారెడ్డి బుధవారం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పది రోజుల క్రితం ఈ సమస్య తన దృష్టికి వచ్చిందని వెంటనే బ్లూ క్రాఫ్ట్ ఉద్యోగులకు తాను అండగా ఉంటానని చెప్పారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఉద్యోగులపై కక్షపురితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.



దీక్షలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

పులి జాడ కోసం గాలింపు

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని పెద్దాపురం గ్రామ సమీపంలోని పొలాల్లో ప్రస్తుతం పులు సంచరిస్తోందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎల్.ధనరాజు తెలిపారు. మంగళవారం సాయంత్రం పోలవరం కుడి కాలువపై ఉన్నట్టు అంచనా వేయగా బుధవారం ఉదయం దేవరపల్లి హైవే జంక్షన్‌కు దగ్గరగా వచ్చి తిరుగుముఖం పట్టిందని తెలిపారు. దాని కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. త్వరలో పాపికొండలు అభయారణ్యంలోకి చేరవచ్చునని అంచనా వేస్తున్నామని తెలిపారు. చుట్టుపక్కల ఉన్న గ్రామల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఇంటికే పరిమితమవ్వాలని హెచ్చరించారు. పొగాకు తోటల్లో పొగాకు ఆకుకుట్లకు వెళ్ళేవారు అతి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కుదిరితే పనులు మానుకోవాలని తెలిపారు. పులి సంచారంపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం పులి గ్రామాలకు అతి సమీపంలో పొలాల్లో ఉండడం చేత ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాలకు వెళ్లే కూలీలు సైతం భయంతో బెంబేలెత్తి పోతున్నారు. ఈ ఆపరేషన్ లో పోలవరం రేంజ్ అధికారి దావీదురాజు, డిఆఒ వేణుగోపాల్, ఎఫ్‌బిఒ కార్తిక్, శ్రీను, పోలవరం రేంజ్ సిబ్బంది, వన్యప్రాణి సంరక్షణ సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులకు సచివాలయ ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి-తాళ్లపూడి

హేతుబద్ధీకరణ పేరుతో బలవంతపు బదిలీలు చేయవద్దంటూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు బుధవారం ఎంపిడిఒ రమణ, తహశీల్దారు శ్రీనివాసరావుకు బుధవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సచివాలయ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యుడు గెడ్డం గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు అందిస్తున్న సచివాలయం ఎన్నికల సమయంలో బదిలీలు చేయడం బాధాకరమైన విషయమన్నారు. సచివాలయంలో ఎనిమిది మంది ఉద్యోగులు ఉండాలన్న నిబంధన మంచిది కాదంటూ, ఎక్కువమంది సచివాలయ ఉద్యోగులు బిఎల్‌ఒలుగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఎన్నికలు అయ్యేవరకు బదిలీలు చేపట్టవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఇర్లపాటి వినీల్, ఉపాధ్యక్షుడు కాకర్ల శ్యామ్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సాధనాల శ్రీను, ఎగ్జిక్యూటివ్ మెంబర్ భారతి, వెల్ఫేర్ అసిస్టెంట్ తేజ తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు



డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మాధవీలత

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత బుధవారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీకాంత్ రాజు, జిల్లా అధ్యక్షుడు ఎంవివి.సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి భరత్ రాజు, మహిళా విభాగం కార్యదర్శి రాజకుమారి పాల్గొన్నారు.



ట్రయల్ రన్‌ను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

పాల వెల్లువ ట్రయల్ రన్ పరిశీలన

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలంలోని ఎస్.ముప్పవరం రైతు భరోసా కేంద్రంలో గనన్న పాల వెల్లువ ఇన్‌స్టలేషన్ ప్రాసెస్‌ను సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ బుధవారం పరిశీలించారు. పాల నాణ్యతల విలువలు గురించి ఎంపిడిఒ ఎస్.బుజ్జి, ఎపిఎం మంగయమ్మ, వెటర్నరీ డాక్టర్ యు.ముఖేష్‌ను అడిగి తెలుసుకున్నారు.

టిడిపిలో 100 మంది చేరిక

ప్రజాశక్తి-గోకవరం

తంటికొండలో వైసిపికి చెందిన సుమారు100 మంది టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపిలో చేరారు. వీరందరికీ నెహ్రూ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ సిఎం వైఎస్.జగన్ ఐదేళ్ల పాలనలో రైతాంగ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ పథకం దూరం చేశారన్నారు. రైతు భరోసా అంటూ రైతులను నిండా ముంచారన్నారు. రోడ్డు రవాణా వ్యవస్థను గుంతల రోడ్లతో దారుణ పరిస్థితికి తీసుకొచ్చారని, ఇరిగేషన్ వ్యవస్థను మర్చిపోయారని తెలిపారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలో భారీ పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కార్పొరేట్ హాస్పిటల్ తీసుకొస్తానని, భావితరాల బంగారు భవిష్యత్తుకు యూనివర్సిటీ స్థాయి విశ్వవిద్యాలయం తీసుకొస్తానని, ప్రతి అంగుళానికి సాగునీరు ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తానని జ్యోతుల నెహ్రూ అన్నారు.



టిడిపిలో చేరిన తంటికొండ గ్రామస్తులు

మాతృభాషను మరువకూడదు

ప్రజాశక్తి-తాళ్లపూడి, నల్లజర్ల

నేటి ఆధునిక సమాజంలో మనుగడ కోసం ప్రతి వ్యక్తి ఇతర భాషలపై ఆధారపడడం తప్పు కానప్పటికీ మాతృ భాష పరిరక్షణ కోసం కృషి చేయాలని తాళ్లపూడి మండల తహశీల్దారు కార్యాలయ గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తహశీల్దారు కార్యాలయం వద్ద తెలుగు అక్షరమాల తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా జోడాల మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తనకు జన్మనిచ్చిన తల్లి ఒడిలో నుండి నేర్చుకున్న భాష మాతృభాష అవుతుందని, ఆ మాతృభాషను కాపాడుకుందాం, మాతృ భాష లో నే మాట్లాడదాం అని ప్రతిజ్ఞ చేయించారు. మండలంలోని బల్లిపాడు ప్రాథమిక పాఠశాలలో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృభాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.

నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలో శ్రీ సంఘమిత్ర విద్యాలయంలో తెలుగు భాషా దినోత్సవం ప్రధానోపాధ్యాయులు గిరి కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులచే తెలుగు భాష గొప్పతనం గురించి వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రథమ ,ద్వితీయ తతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం సంఘమిత్ర విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నల్లజర్లలో బహుమతులతో విద్యార్థులు



తాళ్లపూడి బల్లిపాడు పాఠశాల వద్ద మాతృభాషా దినోత్సవం

పల్స్ పోలియో సన్నాహక సమావేశం

ప్రజాశక్తి-కడియం

మార్చి 3వ తేదీన జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమ సన్నాహక సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జిఆర్.మనోజ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. 0-5 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. తద్వారా భారతదేశం పోలియో రహిత దేశంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కడియం మండల పరిధిలో 35 బూత్‌లు, ఒక మొబైల్ టీమ్, ఒక ట్రాన్సిట్ టీమ్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. మొదటిరోజే పిల్లల అందరికీ పోలియో చుక్కలు వేసేలా అన్ని శాఖల సిబ్బందీ సమన్వయంతో పనిచేయాలని ఎంపిడిఒ కోరారు. ఈ సన్నాహక సమావేశంలో కడియం మండల వైద్యులు డాక్టర ఎన్.జెస్సీ సుప్రియ, డాక్టర్ ఎన్.నాగసాయి మౌర్య, ఆరోగ్య విస్తరణాధికారి ఎం.రామకృష్ణ, హెచ్ఎస్ కృష్ణ కుమారి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ



ఆదిరెడ్డి కుటుంబంపై వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

వైసిపి నాయకులు ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశంలో ఆదిరెడ్డి కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, టిడిపి నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా ఖండించారు. ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తమ నాయకులు ఆదిరెడ్డి కుటుంబానికి, తెలుగుదేశం పార్టీకి అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందన్నారు. ఇటీవలే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, బ్రాహ్మణ, శెట్టిబలిజ, గౌడ ఆత్మీయ సమావేశాలు నిర్వహించినట్టు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు విజయం చేకూర్చి చంద్రబాబును ముఖ్యమంత్రిని, ఆదిరెడ్డి వాసును ఎంఎల్‌ఎ చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. వైసిపి చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో టిడిపిలో చేరుతున్నారని, వైసిపి మునిగిపోయే నావ అని చెప్పారు. తాము కుల రాజకీయాలు చేయబోమని చెప్పారు. ఆదిరెడ్డి కుటుంబాన్ని ప్రజలు ఆశీర్వదించారు కాబట్టే 16 ఏళ్లుగా ప్రజా క్షేత్రంలో ఉన్నారని చెప్పారు. వైసిపి అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లల్లో బిసిలకు ఇసుమంతైనా న్యాయం జరగలేదన్నారు. చట్ట సభల్లో బిసిలకు అధిక రిజర్వేషన్లు కల్పించింది టిడిపియేనని చెప్పారు. బుడ్డిగ గోపాలకృష్ణ, బుడ్డిగ రవి, కడలి రామకృష్ణ, పితాని పైడిరాజు, పితాని కుటుంబరావు, ఆనెం చిన్ని పాల్గొన్నారు.





రచయిత చిలుకూరికి ఘన సత్కారం

ప్రజాశక్తి-కడియం

ప్రపంచ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ కవి, సాహితీ విమర్శకుడు, కథా రచయిత చిలుకూరి శ్రీనివాసరావును బుధవారం ఫిలాంత్రోపిక్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కళాదర్బార్ పేరిట రాజమహేంద్రవరం ధర్మంచరా కమ్యూనిటీ హాల్లో పలువురి సాహితీవేత్తలకు అభినందన సత్కార సభ నిర్వహించారు.బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో కడియం గ్రామానికి చెందిన వర్ధమాన రచయిత చిలుకూరి శ్రీనివాసరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి ఎం.బాలగంగాధర్ తిలక్, తెలంగాణ రాష్ట్ర కళాపరిషత్ అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, అద్దంకి రాజా యోనా తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న బోగవల్లి ప్రసాద్

జనసేన కార్యకర్త కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని తాడిపర్రు గ్రామానికి చెందిన జనసేన పార్టీకి చెందిన తోట పండు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు పార్టీ నాయకులు రూ.1,20,000 సేకరించారు. బుధవారం పార్టీ నిడదవోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి భోగవల్లి ప్రసాద్ పండు కుటుంబానికి ఆ నగదు చెక్కును అందజేశారు.

కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-బిక్కవోలు

బ్లూ క్రాఫ్ట్ సంస్థ యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అనపర్తి ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కార్మికులకు హామీ ఇచ్చారు. కానేడు బ్లూ క్రాఫ్ట్ సంస్థ ఉద్యోగులు వారి హక్కుల కోసం నాలుగు రోజులుగా బిక్కవోలు తహశీల్దారు కార్యాలయం వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని బుధవారం ఎంఎల్ఎ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఎవరూ అధైర్య పడొద్దని, బ్లూ క్రాఫ్ట్ సంస్థ యాజమాన్యంతో మాట్లాడి ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు.



కార్మికులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

నేరాలు ఘోరాలు



250 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి గ్రామ శివారులో పోలవరం కాలువ సమీపంలోని పుంతరోడ్డులో 250 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ లక్ష్మణరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను బుధవారం ఆయన మీడియాకు వెల్లడించారు. ఒడిశాకు చెందిన దామ ఖార తన ముగ్గురు స్నేహితులతో కలిసి దారకొండ నుంచి మహారాష్ట్రకు 12 సంచుల్లో 250 కేజీల గంజాయిని ఒక వాహనంలో తరలిస్తున్నాడు. గండేపల్లి వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. దీంతో పోలీసులకు అనుమానం రాకుండా ఒక ట్రాక్టర్‌లో గంజాయి బస్తాలను వేసి పోలవరం కాలువ సమీపంలోని పుంతరోడ్డుకి తరలించారు. అక్కడ వేరే వాహనంలోకి గంజాయిని లోడు చేస్తుండగా సమాచారం అందుకున్న ఎస్‌ఐ ఎస్.రామకృష్ణ, సిబ్బందితో దాడి చేసి పటుట్కఉన్నారు. ఈ దాడిలో ఒక వ్యక్తిని అదుపులోకి తీకున్నారు. గంజాయితోపాటు, రెండు బైకులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ముగ్గురు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు.దామ ఖారను పెద్దాపురం కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని తెలిపారు.

పేకాడుతున్న నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-చాగల్లు

పేకాట స్థావరాలపై దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. చాగల్లు గ్రామ శివారులో పేకాడుతున్నట్లు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు దాడి చేసి నిందితులను పట్టుకున్నామని తెలిపారు. వారి నుంచి రూ.6,680 నగదు, పేక ముక్కలను సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.



పాల్గొన్న విద్యార్థులు, తల్లిద్రండులు

శ్రీ చైతన్యలో 'ఫ్యామిలీ ఫెస్ట్'

ప్రజాశక్తి-మండపేట

విద్యార్థులకు తల్లిదండ్రుల పట్ల గౌరవం, నైతిక విలువలు పెంపొందించడంలో భాగంగా ఫ్యామిలీ ఫెస్ట్ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మండలంలోని తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల పట్ల గౌరవంతో మెలిగి క్రమశిక్షణతో నడుచుకోవాలన్నారు. ప్రతి నెలా నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రా మ్స్ లో భాగంగా ఇప్పటి వరకు హరిత భారత్, బి హెల్తీ బి హ్యాపీ, జయహో భారత్, సేఫ్ ఆన్ రోడ్, జై కిసాన్ జై భారత, ఫ్యామిలీ ఫెస్ట్ వంటి కార్యక్రమాలను నిర్వహించా మన్నారు. కార్యక్రమంలో డీన్ అరుణ్, సి.ఇం ఛార్జి సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దగ్ధమైన చర్చి పరిశీలన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని వద్దిపర్రు వద్ద దగ్ధమైన చర్చి ప్రాంతాన్ని బుధవారం కొత్తపేట డిఎస్‌పి కెవి. రమణ, రావులపాలెం సిఐ రామ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు చర్చి పాస్టర్‌ను వివరాలు. అడిగి తెలుసుకున్నారు దర్యాప్తును వేగవంతం చేసి కేసులో పురోగతి తీసుకురావాలని సిఐని ఆదేశించారు.



పాల్గొన్న విద్యార్థులు

నైపుణ్యాల ప్రదర్శనకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు ఉపయోగపడతాయని ప్రిన్సిపల్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. పట్టణంలోని నారాయణ స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అమలాపురం జోన్ లోని మండపేట, రావులపాలెం, అమలాపురం, రాజోలు, యానాం, రామచంద్రపురం,ఈ- టెక్నో పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ వి.సుభాష్ చంద్ర బోస్ ఆధ్వర్యంలో ఎజియం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన పోటీలు నిర్వహించారు. అమాలపురం జోన్ ఎటిఎం శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి-కాట్రేనికోన

మార్చి నెలలో జరగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు నూర శాతం ఉత్తీర్ణులు సాధించాలని విజయ జూనియర్ కళాశాల డైరెక్టర్స్ వి.పద్మరాజు అన్నారు. బుధవారం కళాశాల్లో సీనియర్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్స్, పలువురు అధ్యాపకులు మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించడానికి ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. కళాశాల వ్యవస్థాపకులు విజయలక్ష్మి సత్యనారాయణ మూర్తి పేద విద్యార్థులు చదువు కోసం కళాశాలను స్థాపించడం జరిగిందని వారి ఆశయాలను కొనసాగిస్తామన్నారు.

యానాం వార్తలు



గవర్నర్ తమిళసైకి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎంఎల్ఎ అశోక్

మత్స్యకారుల పరిహారానికి గవర్నర్ ఆమోదం

ప్రజాశక్తి - యానాం

మత్స్యకారులకు ఒఎన్‌జిసి నుంచి రావాలసిన నష్టపరిహారానికి సంబంధించిన ఫైలుకు బుధవారం లెఫ్టినెంట్ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ ఆమోదం తెలిపారని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మొత్తం 5,289 మందికి పరిహారం అందించేందుకు గవర్నర్ ఆమోదించారన్నారు. ఛీఫ్ సెక్రటరీ ఆమోదం పొందిన తర్వాత జిఒ విడుదల చేస్తారన్నారు. అనంతరం ఒఎన్‌జిసి సంస్థకు పంపిస్తామన్నారు. తరువాత సంస్థ నుంచి సొమ్ము ప్రభుత్వ ఖాతాకు జమ చేసిన వారం పది రోజుల్లోనే మత్స్యకారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తారన్నారు. మరో 173 మందికి లేబర్ డిపార్‌మెంట్‌లో రిజిష్టర్ చేసుకున్నారని తెలిపారు. వారికి రెండవ జాబితాలో వచ్చేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. పరిహారం అందేలా కృషి చేసిన పుదుచ్చేరి సిఎం రంగసామిని కలిసి కృతజ్ఞతలు తెలిపి దుస్సాలువాతో సత్కరించారు.



ఆక్వా కల్చర్ కార్మికులకు సేఫ్టీ కిట్లు అందజేస్తున్న ఆర్ఎఐ మునిస్వామి

రక్షణ పరికరాల కిట్స్ పంపిణీ

ప్రజాశక్తి - యానాం

మత్స్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక సర్కిల్ ది యానాం ఫంక్షన్ హాల్లో ది మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్పోర్ట్స్ డెవలప్మెంట్ అథారిటీ భీమవరం వారి ఆధ్వర్యంలో ఆక్వాకల్చర్ షెడ్యూల్ కులాల కార్మికులకు చెరువుల్లో బయో సెక్యూరిటీ, వ్యక్తిగత పరిశుభ్రతపై శిక్షణ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఐ మునిస్వామి పాల్గొని ఆక్వాకల్చర్ పై రైతులకు వివరించారు. అనంతరం వారికి సేఫ్టీ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి డి.గొంతియ్య, కొండమూరి భాస్కరరావు, ఈలప్రోలు విష్ణువర్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.



ఇళంగోవన్‌ను సత్కరిస్తున్న ఎంఎల్ఎ అశోక్

ఎంఎల్ఎను కలిసిన కార్పొరేషన్ డైరెక్టర్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరిలో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్‌ను ఆది ద్రావిడ సంక్షేమ, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇలంగోవన్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు సత్కరించుకున్నారు. అనంతరం ఆది ద్రావిడ సంక్షేమ పథకాలు, ఇతర డెవలప్‌మెంట్ పనులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పేద కుటుంబాలకు వ్యాపార నిమిత్తం రుణాలు మంజూరు చేయాలని ఆయనను ఎంఎల్ఎ కోరారు.

23న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

అదనపు హై టెన్షన్ వైర్లు మరమ్మతులు కారణంగా ఈనెల 23న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటలు వరకు యానాం నియోజవర్గంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎఇ లంక కృష్ణారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులకు కలుగుతున్న అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరంలో ఎంపీగా తాను చేసిన అభివృద్ధిని చూసి నచ్చితే ఆశీర్వదించి ఎంఎల్‌ఎగా గెలిపించాలని ఎంపీ మార్గాని భరత్‌రామ్ ప్రజలను అభ్యర్థించారు. బుధవారం నగరంలోని 22వ వార్డులో ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. మహిళలు హారతులతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన వద్ద ఏకరువు పెట్టారు. నాళం భీమరాజు వీధిలో గణపతి ఆలయం బయట భక్తుల కోసం, పూజలు చేసుకునేందుకు వీలుగా షెడ్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి జెఎసి ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, అజ్జరపు వాసు, మానే దొరబాబు, వార్డ్ ఇన్‌ఛార్జి దూరవాసుల సత్యనారాయణ, కొత్త విజయరాజ్యలక్ష్మి, కొత్తా బాలమురళి, అనిల్ జవాన్, రామకృష్ణ, కె.భాస్కర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



వార్డు ప్రజలతో మాట్లాడుతున్న ఎంపీ భరత్



అధ్యాపకురాలిని అభినందిస్తున్న సిబ్బంది

విజేస్ అధ్యాపకురాలికి డాక్టరేట్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక దివాన్ చెరువులోని విజేస్ ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు ఎం.లక్ష్మీ ప్రసన్నకు ఆంధ్రా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆమెచ ఫార్మాస్యూటిక్స్ విభాగంలో రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించే ఔషధాన్ని గెస్ట్రోరేటేంటివ్ పోటింగ్ ఓరల్ ఇన్సటు జెల్‌ను అభివృద్ధి చేసే అంశంపై పరిశోధన చేశారు. 12 సంవత్సరాలుగా విజెఎస్ ఫార్మసీ కళాశాలలో అధ్యాపకురాలిగా పని చేస్తున్నారు. ఆమె పేరు మీద మూడు పేటెంట్లు కూడా ఉన్నాయి. కళాశాల మేనేజ్మెంట్ సహకారంతో డాక్టరేట్ సాధించగలిగానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర, కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్‌వివి.జగన్మోహన్ రెడ్డి, కళాశాల చైర్‌పర్సన్ ఎన్.శకుంతల పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై బుధవారం తాడిపర్రులో సర్పంచ్ కె.నరేంద్రబాబు అధ్యక్షతన సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన 113 పనులకు గాను, రూ.26 లక్షల 7 వేల ఖర్చుపై సామాజిక తనిఖీ నిర్వహించారు. దీంతోపాటు 2024-25 సంవత్సరాలకుగాను 150 పనులకు ఖర్చు అంచనా సుమారు రూ.30 లక్షలుగా నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కట్టా వెంకటేశ్వరరావు, కాంతారావు, ఆడిటర్ వి.అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి పి.సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ కత్తుల జ్యోతిరత్నం, ఉపాధి కూలీలు, రైతులు పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్

డాక్టర్ 'చలమూరు'కు మాతృవియోగం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ చలమూరు తులసీమోహనరావుకు మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి గోవిందమ్మ హఠాన్మరణం చెందారు. ఎంపీ మార్గాని భరత్ రామ్, వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి స్థానిక జెఎన్ రోడ్డులోని చలమూరు నివాసానికి వెళ్లి గోవిందమ్మ భౌతిక కాయాన్ని సందర్శించారు. ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ తులసీ మోహనరావు, శ్రీనివాస్‌లను ఎంపీ పరామర్శించారు. గోవిందమ్మ మాజీ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ మాతృమూర్తి.



గోవిందమ్మ భౌతిక కాయం

వైసిపి అధికార ప్రతినిధులు నియామకం

రాజమహేంద్రవరం : వైసిపి సిటీ నియోజకవర్గ అధికార ప్రతినిధులను ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ నగర శాఖ నియమించింది. ఈ మేరకు వివరాలను బుధవారం వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి మీడియాకు తెలిపారు. సిటీ నియోజకవర్గ వైసీపీ అధికార ప్రతినిధులుగా బిల్డర్ చిన్నా, కొల్లి వినయ్, టేకుమూడి సూరిబాబు, ఉదయ్ రాణా, ఉప్పునూరి దుర్గాప్రసాద్, షబ్బీర్ మహ్మద్‌లను నియమించామన్నారు.

ఘనంగా మాతృ భాషా దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పాఠశాలల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక రవీంద్ర పబ్లిక్ స్కూల్ నందు కళా సాహితీ ఆధ్వర్యం లో భాషా దినోత్సవాన్ని పి.లక్ష్మీ శ్రీనివాసన్ అధ్యక్షతన జరిగింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకుడు పివిఎన్.మూర్తి, సంస్థ గౌరవ అధ్యక్షుడు విత్తనాల వర ప్రసాద రావు, కెయస్ఎన్.ప్రసాద్, పి.విజయ కుమార్ యలమంచిలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా భీమనపల్లి పంచాయతీ భట్టుపాలెం ఎవిఎస్ఎన్ జూనియర్ కళాశాల,అమత ఇంగ్లిష్ మీడియం స్కూల్ లో తెలుగు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ తెలుగు అధ్యాపకుడు, ప్రముఖ సాహితీవేత్త నల్లా నరసింహ మూర్తిని సత్కరించారు. కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ మధుర కపానందం, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నల్లా సరస్వతి దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక సంగమేశ్వర కాలనీలోని ఎంపిపి పాఠశాల్లో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యాంబ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

పాస్‌పోర్టు పడిపోయినది

నా యొక్క **K5110791** నెంబరు గల పాస్‌పోర్టును ది. 30-01-2024న జిరాక్సు నిమిత్తం సూర్య నగర్, అమలాపురం నుండి APSRTC Bus Stop మెయిన్‌రోడ్డు, అమలాపురం వస్తుండగా మార్గ మధ్యలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు గల బ్యాగ్ చినిగి పాస్‌పోర్టు పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రసుకు తెలుపగలరు.

వాసంశెట్టి ప్రదీప్
తండ్రి: కృష్ణార్జునరావు
అమలాపురం-533201
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 8885770071

పోయినది

St. JOSEPH LEPROSY REHABILITATION CENTRE, Thimmarajupalem, Director, Sister Jobina Ambatt అను వారు తెలియజేయునది ఏమనగా, సొసైటీ ఆఫ్ Sisters of the Holy Cross Banglore వారికి క్రయము పొందిన Doct. No. 603/1994 నెంబరు గల Document Original జిరాక్సు నిమిత్తము నిడదవోలు పద్మ జిరాక్సు సెంటరుకు ది. 02-2-2024న వచ్చుచుండగా దారి మార్గములో పోయినది. ఎంత వెతికిన దొరకలేదు. నిడదవోలు పుర ప్రజలకు ఎవరికైనా దొరికిన యెడల మాకు ఇప్పించవలసినదిగా కోరుచున్నాము.

St. JOSEPH LEPROSY REHABILITATION CENTRE,
THIMMARAJUPALEM,
Cell: 9448339089

పలుచోట్ల 'వాలంటీర్లకు వందనం'

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల వాలంటీర్లకు వందనం కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని వాలంటీర్లను సత్కరించి అవార్డులను ప్రదానం చేశారు.

అంబాజీపేట కరోనా కష్టకాలంలో సైతం వాలంటీర్లు అందించిన సేవలు అమూల్యమైనవని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఎంఎల్ఎ చిట్టిబాబు, జెడ్‌పి ఛైర్మన్, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి విప్పర్తి వేణుగోపాలరావు ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. అత్యంత సేవలు అందించిన వాలంటీర్లకు సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర, అవార్డులు అందించి వారిని శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చిట్టిబాబు మాట్లాడుతూ మీ సేవలు మరో అయిదేళ్లు కొనసాగేలా సిఎం జగన్‌ని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో గెలిపించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా వ్యవహరిస్తున్న వాలంటీర్ల సేవలను ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు అభినందిస్తున్నాయని ఇన్ చార్జ్ విప్పర్తి వేణుగోపాలరావు హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, వైస్ ఎంపిపిలు ఎన్.నాగరాజు,ఎస్.లక్ష్మీ బార్గవి రాము, ఎంపీటిసి సమాఖ్య ప్రశాంత్,,సొసైటీ చైర్ పర్సన్ దొమ్మేటి సత్యమోహన్, సర్పంచ్ లు నాగాబత్తుల శాంతాకుమారి, కోట బేబీరాణి, కె.కోటబాబు, మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్, కడలి సుబ్రహ్మణ్యం, మద్దింశెట్టి మల్లిబాబు, యు.నాగబాబు, ఎంపిటిసి లు, ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ బి.మమత తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** మామిడికుదురు అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని రాజోలు ఎంఎల్ఎ రాపాక వర ప్రసాద్ అన్నారు. మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కుసుమ వనజకుమారి అధ్యక్షతన బుధవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం జరిగింది. నియోజకవర్గానికి చెందిన 7 గ్రామాల వాలంటీర్లలో ఇద్దరికి సేవా వజ్ర, ఇద్దరికి సేవా రత్న, 119మందికి ఎంఎల్ఎ సేవా మిత్ర అవార్డులు పతకాలు అందించి శాలువాలతో సత్కరించారు. జరగబోయే సార్వత్రికి ఎన్నిక లో వై సి పి విజయానికి కృషి చేసి, మరో అయిదు ఏళ్ల వాలంటీర్ల గా కొన సాగే అవకాశం నిలబెట్టు కోవాలన్నారు ఈ కార్యక్రమం లో గుబ్బల రోజారమణి, సూరి సెట్టి బాబీ, కటకంశెట్టి ఆదిత్య, గౌస్ మొహిద్దీన్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఎంపిడిఒ తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** జి.మూలపొలం గ్రామ పంచాయతీ పరిధిలో పని చేస్తున్న గ్రామ వాలంటరీలకు ఇంటి పన్ను త్వరగా వసూలు చేసిన నందుకు గాను పంచాయతీ కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు సమక్షంలో వైసిపి నాయకులు మందపాటి బైరవస్వామి, కాటం సత్తిరాజు చేతుల మీదుగా వాలంటరీలకు బుధవారం ముగ్గురికి బహుమతులు అందజేశారు.

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P. No. 90/2019

Between:
శీలం సుబ్బలక్ష్మి & వగైరాలు ...*Petitioners*
AND
పెంకే భాస్కరరావు & వగైరాలు ...*Respondents*

To:
4వ రెస్పాండెంట్: శ్రీమతి పులిదిండి దుర్గాదేవి, భర్త: శ్రీరాములు, డోరు నెం. 1-75, ధనలక్ష్మీపేట, గొల్లపాలెం, కాజులూరు మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు పిటీషనులో పిటీషనర్సు, రెస్పాండెంట్స్‌పై నష్టపరిహారం నిమిత్తము పై పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనులో మీరు అనగా 4వ రెస్పాండెంట్‌కు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ 4వ రెస్పాండెంట్ అయిన మీరు నోటీసులు అందుకోకుండా కాలయాపన చేయుచూ త్రిప్పి పంపించి వేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన పూర్వకముగా తెలియజేయునది ఏమనగా, మీరు **ది. 29-02-2024వ సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనియెడల సదరు పిటీషను మీ పరోక్షమందు తీర్మానించెదరని యిందు మూలముగా తెలియజేయడమైనది.

కె.మాసరరావు, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9440150615

YELESWARAM NAGAR PANCHAYAT
e-Procurement Notice

Online tenders are invited for ROC. No. 154/2020/E1, Dt. 21-02-2024 General-1, 15th FC-1, UPHC-1 (3 works), Estimate amount of Rs. 55.29 Lakhs. Last date of receipt of tenders on or before Dt: 29-02-2024 & 07-03-2024 up to 5.30 P.M. further details can be seen at www.tender.apeprocurement.gov.in

Contact Number: 9652065430, 9652065431

Sd/- **COMMISSIONER**
YELESWARAM NAGAR PANCHAYAT

కొవ్వూరు సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు కోర్టు, కొవ్వూరు
ARB No. 2/2024

ది. కొవ్వూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, నెం. 3423, కొవ్వూరు, Rep. by సెక్రటరీ **-వాది**
Vs
కోడూరి విమల W/o. (లేటు) అశ్వద్ధ నారాయణరావు **-ప్రతివాది**

3వ ప్రతివాది: కోడూరి కృష్ణ కిశోర్, S/o. late అశ్వద్ధ నారాయణరావు, కంఠమణి వారి వీధి, వార్డు నెం.7, కొవ్వూరు - 534350.

వాయిదా తేది: 29-2-2024

పై నెంబర్ కేసులో కోడూరి అశ్వద్ధ నారాయణరావు గారు బ్యాంక్‌లో తీసుకున్న Loan బాకీ నిమిత్తం అశ్వద్ధ నారాయణరావు గారు చనిపోవుట వలన వారి వారసులు అయిన మీపై పై కోర్టులో ARB No. 2/2024 దాఖలు చేయగా 3వ ప్రతివాది ఉద్దేశపూర్వకముగా సమన్లు తీసుకోకుండా Avoid చేయుచున్నందున, కనుక 3వ ప్రతివాది అయిన మీరు **ది. 29-2-2024వ తేదీన ఉదయం 11.00ల** లగాయితు ది. కొవ్వూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నందు మీరు స్వయముగా హాజరై మీ ఆక్షేపణలు తెలియచేయగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

కొవ్వూరు, ది.20-2-2024

Arbitrator / Assistant Registrar
The Kovvur Co Op. Urban Bank Ltd.,
Kovvur

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 358/2023

Between:
కూర్మదాసు మల్లేశ్వరరావు -వాది
AND
ఇంకూలు కోట మహాలక్ష్మి వగైరా -ప్రతివాద్లు

1వ ప్రతివాది: ఇంకూలు కోట మహాలక్ష్మి, W/o. లేటు సూర్యనారాయణమూర్తి, C/o. కె.సత్యవతి, శ్రీ లావణ్య అండ్ కంపెనీ, లిటానీ షాప్, దేవీచౌక్ సెంటర్, Opp. బోంబే బజార్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.
3వ ప్రతివాది: ఇంకూలు పవన్ దత్తా, S/o. లేటు సూర్యనారాయణమూర్తి, C/o. కందగడ్డ సుబ్బారావు, ఫ్లాట్ నెం. 148, స్ట్రీట్ నెం. ఎ51, జాంపేట, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావాలో 1, 3 ప్రతివాదులైన మీరు దావా సమన్లు తీసుకొనక కాలయాన చేయుచున్నందున సదరు దావా **ది. 29-2-2024వ తేదీన** శ్రీ కోర్టులో వాయిదా అయి వున్నది. సదరు తేదీన మీరు **ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, అడ్వకేటు గారు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

వాయిదా తేది: 29-02-2024

K.S.SOMANADHA REDDY
Tanuku 21-2-2024
Advocate, Tanuku
Cell: 7659984777

దావా ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు జుడీషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ వారి కోర్టులో, పెద్దాపురం
I.A. 59/2023, O.S. No. 37/2023

బిట్వీన్:
జోకా మణికంఠ -వాది
అండ్
భీమవరపు చంటిబాబు -ప్రతివాది

ప్రతివాది అడ్రసు: భీమవరపు చంటిబాబు, S/o. మంగియ్య @ పెదమంగియ్య, వయస్సు 62 సం॥లు, డో.నెం. 1-57, రామవరం గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ డిస్ట్రిక్ట్.

పై నెంబరు దావాలో మీపై కోర్టులో దావా పరిహారం నిమిత్తం వాదిగారు దావా దాఖలు చేసినారు. సదరు దావాలో ప్రతివాది అయిన భీమవరపు చంటిబాబు, S/o. మంగియ్య @ పెదమంగియ్య అనే మీకు కోర్టు వారు ఎన్నిమార్లు సమన్లు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై దావా I.A. 59/2023 in O.S. No. 37/2023 పెద్దాపురం కోర్టులో ది. 07-03-2024 వాయిదా అయి ఉన్నది. కావున మీరు శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 07-03-2024 తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు అయి పై దావాలో మీకు ఉన్న ఆక్షేపణలు తెలియజేయవలసినదిగా కోరుచున్నాము. లేనిచో దావా మరియు పిటీషన్లు మీకు పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

వందే విజయ రాజ్‌కుమార్
వాది/పిటీషనర్ తరపున అడ్వకేట్
గణపతి నగర్, సామర్లకోట
సెల్: 8555051549

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 798/2023 in
O.S. No. 358/2023

Between:
కూర్మదాసు మల్లేశ్వరరావు -పిటీషనర్/వాది
AND
ఇంకూలు కోట మహాలక్ష్మి వగైరా -రెస్పాండెంట్స్/ ప్రతివాద్లు

1వ రెస్పాండెంట్/ప్రతివాది: ఇంకూలు కోట మహాలక్ష్మి, W/o. లేటు సూర్యనారాయణమూర్తి, C/o. కె.సత్యవతి, శ్రీ లావణ్య అండ్ కంపెనీ, లిటానీ షాప్, దేవీచౌక్ సెంటర్, Opp. బోంబే బజార్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.
3వ రెస్పాండెంట్/ప్రతివాది: ఇంకూలు పవన్ దత్తా, S/o. లేటు సూర్యనారాయణమూర్తి, C/o. కందగడ్డ సుబ్బారావు, ఫ్లాట్ నెం. 148, స్ట్రీట్ నెం. ఎ51, జాంపేట, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో 1, 3 రెస్పాండెంట్లు అయి వున్నారు. సదరు పిటీషన్, పిటీషనర్ మీ తాలూకు పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని తోడజప్తు చేయమని దాఖలు చేసినందున శ్రీ కోర్టు వారు తోడజప్తు చేసియున్నారు. మీరు సదరు పిటీషన్‌లో నోటీసులు తీసుకొనక కాలయాన చేయుచున్నందున సదరు పిటీషన్ ది. 29-2-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కాబట్టి **ది. 29-02-2024వ తేదీన మీరు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల సదరు పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపర్చడమైనది.

షెడ్యూలు: ప॥గో॥జిల్లా, సజ్జాపురం సబ్.డి., ఇరగవరం మండలం, తూర్పు విప్పర్రు గ్రామపంచాయతీ ఏరియాలోని తూర్పు విప్పర్రు గ్రామం తాలూకు జిరాయితీ మెర్క రి.స. నెం. 115-6రు దాఖలా య. 0.82 సెంట్లున్నూ, రి.స. నెం. 115-7 రులో య. 0.41 ట్లు భూమిన్నీ వెరశి రెండు నెంబర్ల తాలూకు య. 1-23 ట్లు భూమిన్ని మరికొంత భూమిన్నీ కలిపి యిండ్ల స్థలములకు ప్లాట్లుగా విభజించి DTCP Officer, W.G.Dt., Eluru G.No. 433/2018/E, REF: Lr ROC No. 2/2018, Dt. 29-10-2018, TLP No. 41/2018/E రుగా Approved Plan దాఖలా డోరు నెం. 6-40 రుకు సమీపమున గల ప్లాట్ నెం.1రు దాఖలా చ॥గ॥ 380.77 లు స్థలమునకు హద్దులు, కొలతలు.

తూర్పు: ప్లాట్ నెం. 2రు దాఖలా స్థలం 74.2లు.
పడమర: కోన సత్య ఋషి వగైరాల భూమి 74.10లు.
ఉత్తరం: ప్లాట్ నెం. 3రు దాఖలా స్థలం 50.7లు.
దక్షిణం: అ. 33లు వెడల్పు గల లేఅవుట్ రోడ్ 41.5లు.

యీ హద్దుల మధ్య చ॥గ॥ 380.77లు స్థలమునకు చ॥మీ॥ 318.36 ర్లు స్థలము యావత్తు యీజిమెంటు హక్కులతో సహా.

K.S.SOMANADHA REDDY
Tanuku 21-2-2024
Advocate, Tanuku
Cell: 7659984777